# వానొకటి తెలిస్తే...



డా

గారవ
దానికి
డాక్ట
మాట
జీవితం
చెప్పా
కొన్ని
(శ్రీ
చెప్పిన
"(శ్రీహ
కలుసు!
రామూ
పెట్టు!
ఆయన
వున్నాం
విన్నాను
అన్నాల

క్టర్ సీతాపతిగారితో పరిచయమైన్ చాలా కొద్దిరోజులే అయినా, ఆయనంటే ఎక్కడలేని , భక్తి కలిగాయి యువకుడైన శ్రీహరికి. అనేక కారణాలున్నాయి. వయోవృద్ధుడైన చాలా వుత్సాహంగానూ సరదాగానూ డడమే కాక, ఎనభై యేళ్ళు గడిచిన తన లోని ఘట్టా లనేకం శ్రీహరికి కథల్లా డడం, ఎన్నో సలహాల నిస్తూండడం లాంటివి కారణాలు.

హరికి, తన తండ్రి సీతాపతిగారి గురించి మాటలు ఎంతో అర్థవంతంగా తోచసాగాయి. రీ, నువ్వు విశాఖపట్నంలో ముఖ్యంగా వలసిన వ్యక్తి, డాక్టర్ సీతాపతిగారు. ర్తి కొడుకునని చెప్తే, నిన్ను నెత్తిమీద ంటారు ఆయన. చాలా మంచి మనిషి. దగ్గర నేర్చుకోవలసిన విషయా లెన్నో . ఇప్పుడు ఆయన చాలా చితికిపోయాడని కాని ఒకప్పుడు ఆయనకున్న రాబడి ఎవరికీ వుండేది కాదు. దాతృత్వంలో ఆయన్ని మించిన చెయ్యిలేదు. పరోపకారమంటే ఏమిటో ఆయన దగ్గరే నేర్చుకోవాలి అని కొడుకైన శ్రీహరి విశాఖపట్నంలో కాలేజి లెక్చరరుగా వెళ్తున్నప్పుడు చెప్పారు, రామ్మూర్తిగారు.


ఎం. ఎ. పాసయి, అలహాబాదునుంచి ఏలూరు వచ్చిన నాలుగు నెలల్లోనే విశాఖపట్నంలో వుద్యోగం దొరికింది శ్రీహరికి. కాలేజిలో చేరిన రెండు రోజుల తరువాత అల్లిపురంలో వున్న సీతాపతి గారిని కలుసుకోవడానికి వెళ్ళాడు శ్రీహరి.

చిన్న డాబాయింట్లో, హాలులో పడక కుర్చీలో కూర్చొని పేపరు చదువుకుంటున్న వ్యక్తిని చూసి శ్రీహరి, ఆ య నే సీతాపతిగారని పోల్చి తనను పరిచయం చేసుకున్నాడు.

నెరిసిన జుట్టు, తెల్లటి మనిషి, పరిశుభ్రమైన నిరాడంబర వాతావరణంలో, తెల్లటి బట్టల్లో ఏదో శాంతిని అందరికీ పంచివ్వడానికి వచ్చిన దేవదూతలా కన్పించాడాయన శ్రీహరికి. గది చాలా శుభ్రంగా వుంది. ఒక టేబిలూ, దానిమీద కొన్ని మందులూ, దాని కటువైపు ఒక స్క్రీనూ ఇటు కొన్నికుర్చీలూ ఒక బెంచీ ఇవే ఆగదిలో వున్నాయి. తెల్లని, ఫోటోలతో మలినం కాని, గోడలూ, దుమ్మూ, బూజూ, చెత్తా వగైరాలు ఏమాత్రం కనిపించని ఆగదిలో సీతాపతిగారిని చూస్తూంటేనే వచ్చిన రోగికి కొంత బాధ తగ్గుతుంది.

"నువ్వు, రామ్మూర్తి కొడుకువా ? మీనాన్నని చూసి చా లా కా ల మై ం ది సుమా ! చాలా తెలివైనవాడులే. మీ అమ్మ ఎర్రగా లేదని, పిల్లని పెళ్లి చేసుకోనని' పట్టు పట్టేవాడు. ఒక రాత్రంతా కూర్చొని, మీనాన్నకు బోధపర్చాను. చివరికెలాగో ఒప్పించానులే. పెళ్ళిలో మాత్రం నవ్యంగా ఉన్నాడా ? ఉరేగింపు వద్దని పేచీ, పసుపు బట్టలు కట్టుకోనని పేచీ, ఆ పెళ్లికూతురు తండ్రి (అంటే మీతాత) నాదగ్గరికివచ్చి గోల పెట్టేవాడు. నేను చెప్తే మీ నాన్న వింటాడని వాళ్లందరి వుద్దేశం. అన్నిటికీ ఎలాగో ఒప్పించేవాణ్ణి. మొత్తం మీద పెళ్లి అయిందనిపించేసరికి తాతలు దిగొచ్చారు. పెళ్లయిం తరువాత ఏలూరులో ప్రాక్టీసుపెట్టేడు. మీ అమ్మా, నాన్న ఏడాది కొకసారైనా మాయింటికి వస్తుండేవారు" అని ఆయన పాత విషయాల్ని నిన్న మొన్న జరిగిన విషయాల్లాగ చెప్పనారంభించారు. ఆయన ఆవిషయాలు చెప్తూంటే శ్రీహరి ఎంతో సరదాగా విన్నాడు. ముఖ్యంగా శ్రీహరి నాకర్షించిన దేమిటంటే, ఆయన అంతపాతకాలపు విషయాలు చెప్తూ, చివరికి కొందరు వృద్ధుల్లాగ, 'ఏమిటో నాయనా ! ఆ రోజులన్నీ పోయాయి. ఇప్పుడు మీరంతా పెద్దవాళ్లయిపోయారు. మాతరం గతించింది' అనే నిస్పృహతో కూడిన మాటలు అనకుండా ఆ విషయాలు ఇంకా జరుగుతున్నట్టూ, తనింకా యౌవనంలో ఉన్నట్టూ మాట్లాడేవారు. పొరపాటునైనా, విషాదంగాని, నిరాశగాని ఆయన మాటల్లో తొంగిచూసేదికాదు.

అంతేకాకుండా ఎదుటి వ్యక్తి ఎలాటివాడైనా, తగిన గౌరవం ఇచ్చి మాట్లాడుతారు సీతాపతిగారు. రామ్మూర్తిగారి నెలా చూసేవాడో శ్రీహరినీ అలాగే చూసేవాడు ఆయన. శ్రీహరి విశాఖపట్నం ఎందుకొచ్చిందీ, ఎక్కడుంటున్నదీ కనుక్కున్న తరువాత, శ్రీహరిని రోజూ తన యింటికి రమ్మని



ంరారు సీతాపతిగారు. శ్రీహరి కూడా ఆయనొక శిష్టవ్యక్తి అనీ, ప్రపంచానుభవం కలవాడనీ, తన వంటి యువకులకు ఆయనవద్ద నేర్చుకోవలసిన విషయాలెన్నో ఉంటాయనీ గ్రహించి, వీలైనప్పుడల్లా వస్తూంటానని చెప్పాడు.

కొద్ది రోజులు, కాలేజీలో పని అయిపోయిం తరువాత సాయంకాలాలపూట వస్తూండేవాడు సీతాపతిగారి వద్దకు శ్రీహరి. ఆ కొద్ది రోజుల్లోనూ, సీతాపతిగారి యింటి విషయాల్ని కొన్ని తెలుసుకొన్నాడు ఆ యింట్లో సీతాపతిగారూ, మణి అనే వంటబ్రాహ్మడూ తప్ప ఇంకెవరూ లేరు ఆయన భార్య పోయి చాలాకాలమైంది కూతుళ్ళుగాని, కొడుకులుగాని ఎవ్వరూ ఆయన దగ్గర లేరు. ఒక కొడుకు ఇంగ్లాండులో భార్యాసమేతంగా ఉన్నాడు. రెండో కొడుకు ఢిల్లీలో ఉన్నాడు ఒక కూతురు మద్రాసులో ఉంది ఆమె భర్త కా ఫూరిలో పని డాక్టరుగారు వీ రెవ్వరి వద్దకూ వెళ్ళరు మాటల్లో కూడా వాళ్ళ గురించి ఎప్పుడూ ఏమీ చెప్పరు. ఇంచుమించు పదేళ్ళయి ఆయన ఒంటరిజీవితాన్నే గడుపుతున్నారు. ఆయనవద్దకు చాలా కొద్ది మంది రోగులు వస్తారు.

డాక్టరుగారి ప్రశాంత జీవితం శ్రీహరి నెంతో ఆకర్షించింది. ఆయన ఇంట్లో ఉన్న తోటలో అనేక రకాల పువ్వులు పూస్తాయి. డాక్టరుగారు అప్పుడప్పుడు ఆ పూలమొక్కలకు స్వయంగా నీళ్ళు పోసేవారు. హాలు కిటికీలోంచి ఆ పూలమొక్కల్ని చూస్తూంటే శ్రీహరి కెంతో సరదాగా ఉండేది.

ఒకరోజు కాలేజీకి సెలవవటంవల్ల శ్రీహరి ప్రొద్దున్న పది గంటలకల్లా భోంచేసి, డాక్టరుగారి వద్దకు వెళ్లేడు. డాక్టరుగారింటికి దగ్గరగా వెళ్లేటప్పటికి, అప్పుడే ఆ యింట్లోంచి బయటకు వస్తున్న పద్దెనిమిదేళ్ల అమ్మాయి మెట్లు దిగుతూ కన్పించింది. ఆమె శ్రీహరివైపు 'ఎవరా?' అన్నట్లు చూసి తల తిప్పేసుకుంది. ఆ సమయంలోనే శ్రీహరి కళ్ళు ఆమెవైపు చూస్తున్నవల్లా 'ఎవరీ అమ్మాయి ?' అనుకుంటూ ప్రక్కకి తిరిగాయి. ఆ అమ్మాయి శ్రీహరిని దాటి వెళ్లిపోయింది కాని, ఆ అమ్మాయి రూపం శ్రీహరి మనస్సులో గట్టిగా హత్తుకుపోయింది. గుండ్రని మొహం, ఎదుటి వ్యక్తిని తమాషాగా చూసే కళ్ళూ, సన్నని పొడుగాటి శరీరం, శరీరంమీద నగలేమీ లేకపోయినా, కట్టుకున్న బట్టలు అతి సామాన్యంగా ఉన్నా, ఠీవిగా నడిచే నడక తీరులో ప్రత్యేక ఆకర్షణా—ఇవి అమ్మాయిపై శ్రీహరి ఏర్పరచుకున్న భావాలు.

డాక్టరుగారి వద్దకు వెళ్లగానే, ఆయన శ్రీహరిని చూసి, "రావోయ్, శ్రీహరీ. ఇవాళ నీకు సెలవనుకుంటాను" అన్నారు.

"అవునండీ. ఇవాళ కృష్ణాష్టమి."

"అందుకేలే గిరిజ మనకోసం ఏవో పిండివంటలు చేసి తెచ్చింది. నేను ఎంత వద్దంటున్నా ఏవో తెస్తూనే ఉంటుంది. అన్నట్టు కృష్ణుడి పటానికి నాలుగు పువ్వులైనా పెట్టాలి" అంటూ లేచి లోపలికి వెళ్లారు. అప్పటి కింకా ఆయన భోజనం కాలేదని తెలుసుకున్నాడు. లోపల్నించి డాక్టరుగారు శ్రీహరిని భోజనానికి రమ్మని పిలి

# తానొకటి తలిస్తే

చారు. అతను భోజనంచేసి వచ్చానని చెప్పాక, ఆయన భోజనం ముగించుకొని వచ్చారు.

శ్రీహరికి, భగవంతుడిమీద సీతాపతిగారికి ఉన్న అభిప్రాయాలు తెలుసుకోవా లనిపించింది.

"అంతా భగవదేచ్ఛ అని వదిలేసేవాళ్లని చూస్తే నాకు చాలా మంటగా ఉంటుంది" అన్నాడు శ్రీహరి.

"అది నిజమేలే! కాని, అన్నీ మన చేతుల్లో ఉన్నాయనుకోవడం కూడా ఒక్కొక్కప్పుడు మనిషిని తప్పుదార్లోకి తీసుకువెడుతుంది. నీకు ఒక విషయం చెప్తా విను..."

శ్రీహరికి, డాక్టరుగా రొక చక్కని సంఘటన చెప్పబోతున్నారని తెలుసు. కుతూహలంగా ఆయన వైపు చూశాడు.

"నాకు సుందర్రావు అని ఒక చాలా ధనికుడైన స్నేహితు డుండేవాడు. అతని తండ్రి చని

---

ఒకడు:-[రైలు పట్టాలపై అడ్డుగా పడుకొని] ఇవాళ మెయిలు ఏంత ఆలస్యంగా వస్తున్నదండీ!

రెండోవాడు:- నీవు ఇక్కడ ఉన్నావా మహానుభావా! మెయిలు వచ్చేలోపల నీవు ఇంటికి వచ్చి నాకివ్వాల్సిన పైకం ఇచ్చి వెళ్ళొచ్చు! లేచి రా!

వి. కన్నయ్యశెట్టి (కోటనందూరు)

---

పోతూ అతనికి పది లక్షల రూపాయల ఆస్తినిచ్చాడు అతని బంధువుల్లో అందరికీ సుందర్రావంటే ఒక మహారాజులాగ ఉండేది. అత నెప్పుడూ ఖరీదైన బట్టలూ, జోళ్ళూ వేసేవాడు. మా యిద్దరికీ ప్రాణస్నేహం. ఎప్పుడూ బొంబాయి, ఢిల్లీ, కలకత్తా తిరగడం, బుడ్డీలకూ, వారకాంతలకూ ఖర్చుపెట్టడం అతనికి అలవాటయిపోయింది. నా దగ్గర ఎంతో పెద్దమనిషితరహాగా వుండేవాడు. అతని వ్యసనాల సంగతి నాకు తెలిసినా, నేను తెలియనట్టే నటించేవాణ్ణి. ఎందుచేతో మా యిద్దరికీ ఒకరిమీద ఒకరికి చెప్పలేనంత అభిమానం వుండేది"

"సుందర్రావు ఇంట్లో వ్రతాలూ, నోములూ పూజలూ మొదలైనవేవీ చెయ్యనిచ్చేవాడు కాదు. అవన్నీ వట్టి మూఢనమ్మకా లనేవాడు. తద్దినాలు కూడా పెట్టేవాడుకాదు. ఎంతసేపూ బట్టలకూ, విలాసాలకూ, భోగాలకూ ఖర్చుపెట్టేవాడు."

"నారాయణరావని మరొక స్నేహితుడుండేవాడు. అతను పరమ వేదాంతి. అతని స్థితి చాలా హీనంగా వుండేది ఒకప్పుడు చాలా సంపద కలిగినవాడే కాని అతని ఆస్తిని దాయాదులు అక్రమంగా స్వాధీనపర్చుకొని స్వంతవూరులోంచి వెళ్ళగొట్టేశారు. నలుగురు బిడ్డలూ, భార్యా అతనూ పైమీద బట్టతో ఈవూరొచ్చారు. ఆయన అక్కడా అక్కడా కోర్టు కాగితాలూ, దస్తావేజులూ వ్రాసి రోజుకి రెండో మూడో దొరికగానే ఇంటికిచ్చేసేవాడు"

"అంత దరిద్రం అనుభవిస్తున్నా, నారాయణరావు ఏనాడూ 'దేహి' అని ఎవరి ఎదుటా చెయ్యి చాచలేదు. రోజూ సాయంకాలం నా వద్దకువచ్చి వేదాంత విషయాలు చర్చిస్తూండేవాడు. సుందర్రావు కూడా అదేసమయానికి నా దగ్గరికి వచ్చేవాడు నారాయణరావు అన్న మాటలన్నీ సుందర్రావు ఖండిస్తూండేవాడు. సుందర్రావు దేవుడిమీద నమ్మకంపెట్టుకోవడం శుద్ధ మూర్ఖత్వమేనేవాడు. నారాయణరావు అతని మాటల కొక చిరునవ్వు నవ్వి, 'దేవుడు లేనిదే ఈ ప్రపంచమే లే'దని అంటూండేవాడు."

'వీళ్ళిద్దరూ రోజూ ఈ విషయం గురించే వాదించుకొనేవారు నేను వాళ్ళిద్దరితో ఎవరి నమ్మకాలు వారివి, దీనికీ వాగ్వాద మెందుకని సర్దేస్తూండేవాడిని అయినా కర్మంజాలక వాళ్లిద్దరూ కలిసేరో విధిగా వాదనకు దిగేవారు"

"సుందర్రావు పేపరు చూస్తూ, "చూశారా! అమెరికావాళ్ళు ఆటంబాంబు కనిపెట్టారు అణువును భేదించగలిగాడంటే మానవుడు సర్వశక్తిమంతుడైనట్లేకదా! ఇంక వేరే దేవుడు చేసేదేముంది?" అనేవాడు. అందుకు నారాయణరావు "అణుబాంబే భగవంతుడి గొప్పతనాన్ని చాటుతోంది అణువులో అంత శక్తివుందంటే, అది కేవలం భగద్విలాసమే! అందుకే 'అణోరణీయాన్, మహతో మహీయాన్' అన్నారు పరమాత్మని" అనేవాడు. అక్కడనుంచీ ప్రారంభమయ్యేది ఇద్దరిమధ్యా వాగ్వాదము. సుందర్రావు దృష్టిలో నారాయణరావు వట్టి అసమర్థుడని నిరసనగావుండేది. నారాయణరావు కటువంటి దృష్టే లేదు"

"వీరిద్దరూ సుమారు పదేళ్ళు ఈ వూళ్లో వున్నారు. ఈ పదేళ్ళలోనూ ఇద్దరి అభిప్రాయాలూ అలాగేవున్నాయి. కాని మారలేదు" అని డాక్టరుగారు ఆగారు.

శ్రీహరి ఆత్రుతగా, "ఆ తరవాతేమయింది?" అని అడిగాడు. శ్రీహరికి వాళ్లద్దరి జీవితాలూ ఎలా నడిచాయో తెల్సుకోవాలనుంది.

"నారాయణరావుకి ఒక స్నేహితుడి సహాయంవల్ల అతను ఆస్తి గురించి కోర్టులో పిటీషన్ పెట్టడం అనేకమంది అతని తరఫున పని చెయ్యడంవల్ల, పోయిన ఆస్తంతా తిరిగి వచ్చేసింది. పదేళ్ళనుభవించిన దరిద్రం అతన్ని హఠాత్తుగా వదిలేసింది. నారాయణరావు కుటుంబంతోసహా వాళ్ళ ఊరెళ్ళిపోయాడు. అయినా వారానికొకసారి నా దగ్గరికి వస్తూండేవాడు. అతనిలో, ఆకస్మికంగా తిరిగి వచ్చిన ఐశ్వర్యం ఏమాత్రం అహంభావం కలిగించకపోగా అతనిలోని వేదాంతాన్నింకా ఎక్కువ చేసింది"

"సుందర్రావు ఆస్తంతా హరించిపోతోందని అంతకుముందే వింటూ వచ్చాను. నేను అతనికెన్నో

పారులు జాగ్రత్తగా వుండమనీ, చెడుతిరుగుళ్ళు తిరగొద్దని చెప్తూవచ్చాను. అయినా అతను దుర్మార్గుల చేతిలో కీలుబొమ్మై ఆస్తంతా పోగొట్టుకున్నాడు. చివరికి వాళ్ళున్న ఇల్లు కాళీజేసి, నిల్చున్న పాటున తనూ భార్యా, బిడ్డా తలదాచుకోవడానికి ఒక పూరింట్లో చేరవలసి వచ్చింది. అతనీ దుస్సంఘటనకు తట్టుకోలేకపోయాడు "

"ఒకనాడు నాకు హఠాత్తుగా కబురొచ్చింది' సుందర్రావు మరణవేదన పడుతున్నాడు, రమ్మని. నేను వాళ్ళింటికి వెళ్ళేసరికి అతను విపరీతమైన బాధ పడుతున్నాడు. వెంటనే, అతన్ని చూస్తూనే ఏదో మింగాడని పసికట్టి, 'ఏం మింగావని?' అడిగాను. దూరంగా క్రింద విసిరివేయబడ్డ కాళీసీసా చూపించాడు. దాని వాసన చూడగానే అతను 'యాసిడ్' త్రాగాడని తెలిసింది అతన్నెవరూ రక్షించలేరు సరి కదా, అతని వేదన తీర్చడానికి మరొక ఘాటైన విషం ఇవ్వవలసి వుంటుందేమో?నని భయపడ్డాను. కాని, అదృష్టవశాత్తూ వెంటనే ప్రాణం వదిలేశాడు.

"అతనిస్థితి నాకు తెలుసు కాబట్టి, అంత్యక్రియలవీ నేనే జరిపించాను. నాచేత సహాయం పొందడానికి అతని భార్య ఇష్టపడలేదుగాని, ఒక చిన్న అబద్ధమాడి ఆమెను ఒప్పించాను."

"ఏమని అబద్ధమాడారు?" అని అడిగాడు శ్రీహరి.

"ఆఁ! ఏమీలేదూ. ఒకప్పుడు సుందర్రావు నాకు కొంత డబ్బిచ్చాడనీ,అది అతనికి తిరిగి ఇద్దామనుకుంటూనే అశ్రద్ధ చేశాననీ, కాబట్టి ఆడబ్బే ఖర్చు పెట్టాననీ చెప్పాను. సుందర్రావు భార్య ఎంతో అయిష్టంతో నాసహాయాన్ని పొందడానికి అంగీకరించింది. మొత్తంమీద ఆమెకు కొంతవరకూ సాయంచేసి నా స్నేహఋణం తీర్చుకున్నాను. ఇంతకీ చెప్పవచ్చినదేమిటంటే, సుందర్రావు తన జీవితంలో కొంతవరకూ భగవంతుడిమీద నమ్మకం అలవర్చుకొనివుంటే, కష్టకాలం వచ్చినప్పుడు ఇంత దిగజారిపోయేవాడుకాదు. మానవుడికి జీవితంలో ముఖ్యమైనది మనోబలం. అది కోల్పోయినట్లైతే మానవుడు ఎందుకూ పనికిరాడు. వేదాంతం యొక్క ప్రయోజనం' మానవుడికి జీవితాన్నెదుర్కొనగలిగేటట్లు చెయ్యడం, తరువాత జీవిత పరమావధిని సాధించడానికి దారిచూపడం."

శ్రీహరి, "కాని, అంతా వేదాంతులే అయితే, ఇక కష్టపడి పనిచేసేవాడే వుండడు." అన్నాడు

సీతాపతిగారు, "వేదాంతం అంటే అది కాదోయ్ గీతలో చెప్పినట్లు, నువ్వు చెయ్యగలిగినది పూర్తిగా చెయ్యి. నీ స్వధర్మాన్ని నువ్వు నెరవేర్చు. ఫలితం మట్టుకు ఎలాటిది వచ్చినా అది భగవత్ప్రసాదమనుకో. ఈ సంగతిని గ్రహించినవాడెవడూ వేదాంతాన్ని కొట్టి పారెయ్యడు" అన్నారు.

సీతాపతిగారిమాటలు శ్రీహరి బుర్రలో ఒక 'చైన్ రియాక్షన్' ప్రారంభింపచేశాయి. సీతాపతిగారి అనుభవం, విజ్ఞానం, బైటకు తెలియని సాధనా, అన్నీ శ్రీహరికి ఆ మాటల్లో ద్యోతకమయ్యాయి.

వారం రోజుల్లో శ్రీ హరికి సీతాపతిగారు గొప్ప వేదాంతిఅనీ, భారతీయ సంస్కృతేకాక, పాశ్చాత్య సంస్కృతికూడా బాగా తెలిసిన వ్యక్తిఅనీ, తెలిసింది. ఆదివారాల్లో శ్రీహరి భోజనమయ్యాక సీతాపతిగారింటికి వెళ్తుండేవాడు. ఒకటి రెండుసార్లు శ్రీహరికి కృష్ణాష్టమిరోజున కన్పించిన అమ్మాయి తారసపడింది. ఆ అమ్మాయిపేరు గిరిజ అని మాత్రం సీతాపతిగారిమాటలవల్ల తెలిసింది గిరిజ ఎవరో, సీతాపతిగారింటికి ఎందుకు వస్తూంటుందో శ్రీహరికి తెలుసుకోవాలనుంది. కాని, ధైర్యంచేసి సీతాపతిగారి నడగలేకపోయాడు.

ఒక ఆదివారం మామూలుగా భోంచేసి సీతాపతిగారివద్దకు బయల్దేరాడు శ్రీహరి. దారిలో అవాళ ఎలాగైనా గిరిజ గురించి డాక్టరుగారి నడిగి తెలుసుకోవాలనుకున్నాడు. ఆమె అవివాహిత అని తెలుస్తోంది. ఆమె రూపం శ్రీహరి మనస్సులో అనేకసారులు వూహించుకున్న తన 'ప్రణయసుందరి' రూపాన్ని పోలివుంది. ఆమె బహుశా సీతాపతిగారి వద్దకు వచ్చే రోగుల తాలూకు బంధువై వుండవచ్చును. కాని ఆమె చేతిలో అతని కెప్పుడూ మందు సీసా కన్పించలేదు. లేక సీతాపతిగారి స్నేహితుల అమ్మాయికావచ్చును ఏమైనా ఆమెనుగురించి వివరాలు తెలుసుకొనందే శ్రీహరికి తోచేటట్లులేదు. తను పరస్త్రీ గురించి అనవసర కుతూహలత చూపిస్తున్నానని ఆయన అనుకోవచ్చు. కాని సీతాపతిగారికి తనమీద ఎంతో వాత్సల్యం వుందని శ్రీహరికి తెలుసు. కాబట్టి ఆయన తన నపార్థం చేసుకోరు.

సీతాపతిగారింటికి వెళ్ళేసరికి శ్రీహరికి తను వూహించని దృశ్యం కన్పించింది. డాక్టరుగారు మంచం మీద పడుకొని వున్నారు. తల దగ్గర గిరిజ కూర్చొని తడిగుడ్డమీద ఉడుకులోన్ వేస్తోంది. మణి దిగాలుగా నిల్చున్నాడు. శ్రీహరిని చూసి గిరిజ లేచినుల్చుంది. డాక్టరుగారు కళ్ళు తెరవలేదు.

"తాతయ్యకి బాగా జ్వరం వచ్చింది నూట నాలుగుంది. మందేమీ పుచ్చుకోకుండా పడుకొన్నారు" అంది గిరిజ.

శ్రీహరి కొంచెం గాభరా పడ్డాడు. తను ఏం జెయ్యాలో కూడా అతనికి తెలియలేదు. సీతాపతిగారి వంటిమీద చెయ్యివేసిచూశాడు. బాగా వేడిగావుంది. గిరిజవైపు చూశాడు. ఆమె సీతాపతిగారివైపు చూస్తోంది. శ్రీహరి, "ఎవరినైనా డాక్టర్ని తీసుకు వస్తాను" అన్నాడు.

ఇంతలో సీతాపతిగారు కళ్ళు తెరిచి, "ఎవరు? నువ్వా శ్రీహరీ!" అని మళ్ళీ కళ్ళు మూసుకొన్నారు. రెండు నిముషాలున్న తరువాత మళ్ళీ కళ్ళు తెరిచి, "ఇలా రా! శ్రీహరీ!" అని దగ్గరికి రమ్మని మెల్లిగా పిల్చారు.


శ్రీహరి ఆయనవద్దకు వెళ్తూ, "ఎవర్నైనా డాక్టర్ని పిల్చుకువస్తానండీ" అన్నాడు.

"అబ్బే! అక్కర్లేదోయ్, నాదగ్గరా మందులున్నాయి. మరేం పరవాలేదు" అన్నారు అని మాట్లాడడానికి వోపికలేక మూలుగుతూ కళ్ళు మూసుకొన్నారు. శ్రీహరికి చాలా బాధ కలిగింది.

"అసలెప్పటినుంచి వచ్చింది జ్వరం?" అని అడిగాడు గిరిజ నుద్దేశించి శ్రీహరి.

"బహుశా రాత్రినుంచీ వుండివుంటుంది ప్రొద్దున నేను వచ్చేటప్పటికి వంటిమీద స్పృహలేదు. మణి నడిగితే 'బాబుగారికి జ్వరమొచ్చింది' అన్నాడు. టెంపరేచరు చాలా ఎక్కువగా వుందని, తలమీద తడిగుడ్డ వేస్తున్నా"నంది గిరిజ.

శ్రీహరికి ఎవరినైనా డాక్టర్ని పిలుచుకువద్దామనివుంది. కాని సీతాపతిగారందు కిష్టపడటంలేదని వూరుకున్నాడు. గిరిజ బార్లీ, గ్లూకోజు ఆయనచేత బలవంతంగా తాగిస్తోంది. శ్రీహరి అవాళంతా డాక్టరిగారివద్దనే గడిపాడు. గిరిజ ఆయనకెంతో సేవ చెయ్యడం చూసి శ్రీహరి కామెయందు చాలా గౌరవభావం ఏర్పడింది. మధ్యాహ్నం శ్రీహరికీ కాఫీ ఇచ్చింది. డాక్టరుగారు,మధ్య మధ్య కళ్ళు తెరవడం ఏవో రెండు




"నాకొద్దు నాన్నా...మాష్టారు కాఫీకొడ్తే చంపేస్తానన్నారు!..."

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది




"హయ్యో! గబుక్కునెవరైనా వస్తే ఇవ్వచ్చని అట్టేపెట్టానండీ ఆ **కిసాన్** స్క్వాష్ సీసా!"




ముందు జాగ్రత్త ఉన్న ఇల్లాళ్ళందరూ, గబుక్కున ఇంటి కెవరైనా అతిథులువస్తే ఇవ్వడానికని ఎప్పుడూ అదనంగా ఒక "కిసాన్ స్క్వాష్" సీసా వేరే అట్టేపెట్టి ఉంచుతారు. చెట్టునముగ్గిన పళ్ళనుంచి తీసిన ఈ రసంలో బలవర్ధకాలైన విటమినులు పుష్కలంగా ఉంటాయి. ఏడాది పొడుగునా ఏకాలమైనా ఈ పళ్ళరసం ఇవ్వచ్చు. పుచ్చుకోనూవచ్చు. మరచిపోగలరు: ఎప్పుడూ మీ యింట్లో రెండు మూడు సీసాలు అట్టేపెట్టి ఉంచుకోండి. ఆరెంజి, లెమన్ లాటి మరి ఆరురకాల పళ్లరసాలున్నాయి.

కిసాన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, బెంగుళూరు

EWT-KP 1314


# తానొకటి తలుస్తే

మాటలు మాట్లాడి, మళ్ళీ నీరసంగా కళ్ళు మూసుకోడం తప్ప మరేమీ చేయ్యలేకపోయారు.

"నువ్వు భోంచేశావా, అమ్మా?" అని నీరసంగా సీతాపతిగా రడగడంతో శ్రీహరికి తను వచ్చిన తరువాత ఆమె ఏమీ తీసుకోవడం తను చూడలేదు అన్న విషయం జ్ఞాపకమొచ్చింది.

"చేస్తాలే, తాతయ్యా! నాకాకలిగాలేదు" అంది.

శ్రీహరి గిరిజవైపు చూసి ఆశ్చర్యపోయాడు. ప్రొద్దుటి నుంచి భోజనమైనా చెయ్యకుండా ఆమె ఆయనకు సేవ చేస్తోంది. ఆ అమ్మాయి ఆయనకేమీ చుట్టమైనట్లు లేదు. అయినా ఆమెకు ఆయన యందు ఎంతో అభిమానమున్నట్లుంది ఆమె భోజనం లేకుండా వుండడం శ్రీహరి సహించలేకపోయాడు తను ప్రొద్దుటినుంచి కూచున్నా ఉన్న మాటేగాని, సీతాపతి గారి కేమీ చెయ్యలకపోయాడు. ఎలాగైనా ఆమెను భోంచెయ్యమనాలను కున్నాడు

"మీరు భోంచెయ్యండి నేను కాసేపు ఆయన దగ్గర కూచుంటాను" అన్నాడు శ్రీహరి

"అవసరం లేదండీ. నేను సాయంకాలం ఏదో తీసుకుంటాను. తాతయ్య ఏదైనా మందు తీసుకుంటే బాగుణ్ను" అంది గిరిజ, తన భోజన ప్రసంగాన్ని మారుస్తూ

"నాకు తెలిసిన డాక్టరొకతను వున్నాడు. పిల్చుకు రానా?" అని అడిగాడు. గిరిజ తలవూపింది.

శ్రీహరి డాక్టర్ని తీసుకు వచ్చి చూపించాడు. డాక్టరు ఫరవాలేదని, రెండు రోజుల్లో తగ్గిపోతుందని చెప్పాక, డాక్టరిచ్చిన మందు గిరిజ కిచ్చి శ్రీహరి రూముకి వెళ్లిపోయాడు

మర్నాడు ప్రొద్దున్న కాలేజీలో కొంత పని వుండడం వల్ల, సాయంకాలందాకా శ్రీహరి సీతాపతి గారింటికి వెళ్లలేకపోయాడు. సాయంకాలం శ్రీహరి డాక్టరుగారింటికి వెళ్ళేసరికి జ్వరం కొంత వరకూ తగ్గిందని గిరిజ చెప్పింది. ఆమె ఆ క్రితం రోజు ప్రొద్దుటినుంచీ తన యింటికి వెళ్లినట్లు లేదు ఆమెను చూస్తూన్నకొద్దీ శ్రీహరికి ఆమె మీద ఎంతో గౌరవం కలగ నారంభించింది.

శ్రీహరి రావడం చూసి డాక్టరుగారు, "ఎందుకోయ్, ఈమాత్రందానికింత ఖంగారు పడిపోయారు మీరిద్దరూ. గిరిజ చెప్పింది నువ్వు డాక్టర్ని పిల్చుకు వచ్చావట! మీకిద్దరికీ శ్రమ యిచ్చాను" అన్నారు.

"నాకేం శ్రమలేదు ఆమె మాత్రం మీగురించి ఎంతో శ్రమపడింది" అన్నాడు, శ్రీహరి గిరిజను చూపిస్తూ

"పిచ్చిపిల్ల. నామీద, వాళ్లనాన్నకుమల్లేనే ఎంతో అభిమానం గిరిజకి" అన్నాడు డాక్టరు గారు. ఇంతలో గిరిజ లోపలికి వెళ్లింది ఇదే సమయమని శ్రీహరి, "ఈమె, మీకేమీ కాదా?" అన్నాడు.

"అవ్వే! నాస్నేహితుని కుమార్తె. వాళ్లకు ఏదో అవసరానికి అడ్డుపడ్డానని . . . వాళ్లకు నేనంటే ఎంతో అభిమానం. నే చేసిందేమీ లేదు." అన్నారు డాక్టరుగారు నీరసంగా.

గిరిజ కాఫీతెచ్చి శ్రీహరికీ, డాక్టరుగారికీ ఇచ్చింది శ్రీహరికి, డాక్టరుగారి మాటలు విన్నదగ్గర్నుంచీ బుర్రలో అనేక ఆలోచనలు పరిగెత్త నారంభించాయి డాక్టరుగారు సహాయం చేసిన సుందర్రావుగారి కుమార్తె అయివుంటుంది గిరిజ అయితే వాళ్లు చాలా బీదస్థితిలో వున్నారన్నమాట! గిరిజను చూసి శ్రీహరి ఎంతో జాలిపడ్డాడు మనస్సులో

డాక్టరుగారు మాట్లాడుతూనే నిద్రపోయారు శ్రీహరి మర్నాడు వస్తానని చెప్పి గిరిజ దగ్గర సెలవు తీస్కొని తన రూముకి వెళ్ళిపోయాడు రూముకి వెళ్ళిన దగ్గర్నుంచీ శ్రీహరి మనస్సులో గిరిజరూపం ప్రత్యక్షమైంది పాపం! తండ్రి ఆత్మహత్య చేసుకొన్నాడు నిరాధార పరిస్థితి డాక్టరుగారి సహాయంతో నెగ్గుకొస్తున్నారు బొత్తిగా డబ్బులేని, ఇటువంటి సంబంధానికి తన తలితండ్రులు ఇష్టపడరు కాని, ఆమె అందం, ఓర్పూ, మంచితనం చూస్తుంటే తన కోరిన అర్ధాంగి, ఆమె ననిపిస్తోంది శ్రీహరి వెంటనే తలితండ్రులకొక ఉత్తరం రాశేశాడు అందులో తను, గిరిజ అనే అమ్మాయిని ప్రేమించాననీ, ఆమెను పెళ్ళిచేసుకోదల్చుకున్నాననీ, ఆమె చాలా బీదకుటుంబానికి చెందినదనీ, అయినా చాలా అందమైనదీ, సద్గుణవంతురాలూననీ వ్రాశాడు ఏమైనాసరే తను గిరిజను వివాహమాడదల్చానని వారికి తెలియపర్చాడు

మర్నాడు డాక్టరుగారింటికి శ్రీహరి వెళ్ళేటప్పటికి డాక్టరుగారు మామూలుగా పడక కుర్చీలో కూచొని పేపరు చదువుకుంటున్నారు శ్రీహరిని చూసి నవ్వుతూ పలకరించారు

"ఏం శ్రీహరీ! నువ్వూ, గిరిజా ఈ ముసలాడి గురించి చాలా ఖంగారుపడిపోయారే! మీ యిద్దర్నీ చాలా శ్రమపెట్టాను" అన్నారు సీతాపతిగారు

"అబ్బే! కష్టమంతా గిరిజదే నేనేమీ చెయ్యలేదు" అన్నాడు శ్రీహరి అతని దృష్టి గిరిజవైపే వుంది గిరిజ లోపల్నుంచి రెండు కప్పులతో కాఫీ తెస్తూ, శ్రీహరి మాటలు వింది

"లేదు తాతయ్యా! నాకోసం డాక్టర్ని తీసుకొచ్చి ఆయనే నాకన్నా ఎక్కువ శ్రమపడ్డారు" అంది గిరిజ

గిరిజ అందిచ్చిన కాఫీ కప్పు తీసుకొని శ్రీహరి కాఫీ త్రాగుతూ, ఆమెవేపే చూడ నారంభించాడు గిరిజ కూడా అతనితో అప్పుడప్పుడు చూపులు కలిపి కొద్దిగా సిగ్గుపడుతోంది

"చూడమ్మా గిరిజా! శ్రీహరి నా దగ్గర కాసేపు కూచొంటాడుగాని, నువ్వు ఇంటికి వెళ్ళిరా అమ్మా" అన్నారు సీతాపతిగారు గిరిజతో గిరిజకు వెళ్ళడం ఇష్టంలేకపోయినా, ఇంటివద్ద అత్యవసరమైన పని వుండడంవల్ల వెళ్ళింది

గిరిజ వెళ్ళిన తరువాత, శ్రీహరి ఆమెను గురించే ఆలోచిస్తూ మౌనంగా వున్నాడు. డాక్టరుగారు శ్రీహరివైపు చూస్తూ, "గిరిజ చాలా మంచిపిల్ల సుమా!" అన్నారు

శ్రీహరికి తన మనస్సులోవున్న విషయం డాక్టరుగారితో చెప్పాలనిపించింది శ్రీహరి వుద్దేశంలో గిరిజయొక్క పరిస్థితినిబట్టి, ఆమెను తను వివాహం చేసుకుంటానంటే, ఆమె తల్లి చాలా సంతోషిస్తుందనేభావం వుంది కాని గిరిజ మనస్సు కనుక్కోవడం అవసరం. అందుకు డాక్టరుగారే తగినవారు.

"డాక్టరుగారూ, గిరిజను చూసిన దగ్గర్నుంచి నా మనస్సు ఏలాగో అయిపోయిందండి ఆమెవంటి పిల్లనే పెళ్ళిచేసుకుందామని చాలాకాలంబట్టి అనుకుంటున్నాను" అన్నాడు

శ్రీహరి భుజం [illegible]పెట్టి సీతాపతిగారు, "అయితే నువ్వు గిరిజను పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నావన్నమాట" అన్నారు నవ్వుతూను శ్రీహరి కూడా చిరునవ్వు నవ్వాడు

"మా నాన్నగారికి కూడా ఈ విషయం రాశాను" అన్నాడు కాస్సేపాగి శ్రీహరి, "కాని ఆమె యిష్టపడుతుందో, లేదో?" అని డాక్టరుగారివైపు చూశాడు ఆయన చిరునవ్వు నవ్వారు

"ఆ విషయాలన్నీ నేను కనుక్కొంటానులే" అన్నారు శ్రీహరి హృదయభారం చాలావరకు తగ్గింది సీతాపతిగారు ఈ విషయంలో కలగజేసుకోడానికి ఇష్టపడగానే అతనికెంతో ధైర్యం వచ్చింది కొద్దిసేపు ఇతర విషయాలు మాట్లాడాక గిరిజ అభిప్రాయం కనుక్కోమని మరొకసారి డాక్టరుగార్ని ప్రార్థించి శ్రీహరి రూముకు వెళ్ళిపోయాడు

మరునాడు శ్రీహరిలేచి, కాలకృత్యాలు తీర్చుకొని కాలేజీకి వెళ్దామని డ్రెస్సు వేసుకుంటూంటే, అతని తండ్రి రామ్మూర్తిగారు వచ్చారు తండ్రీ, కొడుకులు పరస్పరం కుశలప్రశ్నలయ్యాక రామ్మూర్తిగారు కొడుకు వ్రాసిన ఉత్తరం గురించి ప్రస్తావించారు ఆ సంబంధం విషయమే కనుక్కుందామని వచ్చానన్నారు

శ్రీహరికి తన తండ్రి తన వుద్దేశాన్ని ఆమోదించడేమోనని భయం వేసింది "ఆమె చాలా అందమైనది చాలా గుణవంతురాలు నాన్నగారూ వాళ్ల నాన్నగారు చనిపోయారు వాళ్ళు చాలా బీదస్థితిలో వున్నారు అయినా ఆ అమ్మాయే నాకు నచ్చింది" అన్నాడు

"అలాగేరా! నీమాట నేను కాదనను కానీ, కాస్త సంప్రదాయం, స్థితిగతులూ చూడాలికదా" అన్నారు రామ్మూర్తిగారు

"అవన్నీ డాక్టరుగారి నడిగి తెలుసుకోండి" అన్నాడు శ్రీహరి తన కాలేజీ టైమయిందనీ, తను వెళ్ళివస్తాననీ, అంతవరకూ తన తండ్రిని రూములో వుండమనీ, రాత్రి అన్ని విషయాలూ మాట్లాడుకుందామనీ చెప్పి శ్రీహరి కాలేజీకి వెళ్ళిపోయాడు.

రామ్మూర్తిగారు తమ ఏకైకపుత్రుడైన శ్రీహరి మాట తోసేసి, అతన్ని నొప్పించడం మంచిదికాదని ఒకవైపూ, బొత్తిగా అంత తక్కువ స్థితిలోవున్న అమ్మాయిని చేసుకోవడమా అన్న సందేహం మరొకవైపూ, మనసు ఊగులాడుతూంటే, 'ఎందుకైనా మంచిదని' సీతాపతిగారి సలహా అడుగుదామని ఆయన ఇంటికి వెళ్ళారు

మధ్యాహ్నం ఒంటిగంటకు రూముకు తిరిగి వచ్చిన శ్రీహరికి, రూములో తన తండ్రీ, ఆయనతోబాటు మరొక పెద్దమనిషి వుండడం ఆశ్చర్యం కలిగించింది

"వీడేనండి మా అబ్బాయి శ్రీహరి. అలహాబాదులో ఎం ఏ పాసయ్యాడు ఇక్కడ కాలేజీలో లెక్చరరుగా పని చేస్తున్నాడు" అని ఆ కొత్త వ్యక్తికి శ్రీహరిని పరిచయంచేసి, రామ్మూర్తిగారు శ్రీహరితో, "వీరు నారాయణరావుగారని, మన సీతాపతిగారి మిత్రులు నువ్వు చెప్పిన అమ్మాయి తండ్రి" అని అన్నారు

"ఆ! గిరిజ . . . "

"అవును మా అమ్మాయే మీరు మా అమ్మాయిని వివాహం చేసుకొనడాని కిష్టపడ్డారని సీతాపతిగారు చెప్పారు అమ్మాయి కూడా ఇన్నాళ్ళూ బి ఏ. పాసయితేగాని పెళ్ళి చేసుకోనంది మొన్ననే పాసయింది"

శ్రీహరి కిదంతా అయోమయంగావుంది గిరిజ, నారాయణరావుగారి పుత్రికెలా అయిందో అతనికి తెలియటంలేదు పైగా బి ఏ పాసవడం మరీ విచిత్రంగా వుంది తన తండ్రీ, ఈ పెద్దమనిషీ కలిసి తనను వెర్రివాడినిచేసి, ఇంకో సంబంధం అంటగట్టాలని చూస్తున్నారేమో? "మీరు పొరపాటు పడుతున్నారు నేను కోరిన గిరిజ మీ అమ్మాయికాదు" అన్నాడు శ్రీహరి గట్టిగా

అంతవరకు తన చేతిలో వుంచిన గిరిజ ఫోటోను శ్రీహరి చేతికిస్తూ, రామ్మూర్తిగారు, "ఈమె ఎవరు?" అని అడిగాడు

"ఈమే గిరిజ" అన్నాడు శ్రీహరి

"చంపావురా నీ ఉత్తరంచూసి సీతాపతిగారు కూడా విరగబడి నవ్వారు ఆయనన్న మాటల్ని నువ్వు అపార్థం చేసుకున్నావు సుందర్రావుగారి కుటుంబం ఎప్పుడో ఈవూరు వదిలేశారు గిరిజ ఈవూళ్లో బి ఏ దాక చదివింది ఆమెకోసం ప్రత్యేకం ఈ వూళ్లో ఆమెపేర నొక మేడ కొన్నారు నారాయణరావుగారు ఆయన ఆస్తి సుమారు ఆరు లక్షల విలువగలది సీతాపతిగారి సాయంవల్లనే వాళ్ళకు తిరిగి లభించింది అందువల్ల ఇంటిల్లిపాదికీ ఆయనంటే చాలా అభిమానం ముఖ్యంగా గిరిజకు మరీనూ" అన్నారు రామ్మూర్తిగారు

శ్రీహరికి తనెంత పొరబడిందీ తెలిసింది బీదపిల్ల అనుకున్న గిరిజ, లక్షాధికారుల ముద్దుబిడ్డన్నమాట! నిరాడంబరంగా కన్పించే ఆ యువతి బి. ఏ. పాసయింది! తన నామె వివాహం చేసుకుంటుందా? "మరి గిరిజ కిష్టమేనా?" అన్నాడు నీరసంగా.

"ఆమె అంగీకరించబట్టే నారాయణరావుగారు నిన్ను చూడటానికి వచ్చారు" అన్నారు రామ్మూర్తిగారు. శ్రీహరి హృదయంలో సంతోషం పొంగింది. ★

---

బిచ్చగాడు :- అమ్మా! కవళం.

ఇంట్లో ఒంటరిగా కూర్చున్న పెద్దమనిషి :- మా ఆవిడ లేదు ఫో.

బిచ్చగాడు :- అయ్యా కవళం అండీ!

మాదన నిత్యానందం, (పుదిపట్ల)

---